నెల్లిమర్లని రోల్‌మోడల్ గా తీర్చిదిద్దుతా

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి

విశాలాంధ్ర డెంకాడ: జన విజయ యాత్రలో భాగంగా ఆదివారం డెంకాడ మండలంలోని చింతలవలస మరియు రఘుమండ గ్రామ పంచాయతీలలో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి లోకం నాగ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్లగా ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కరువయ్యాయని, స్థానిక ఎమ్మెల్యే బడ్డుకొండఅప్పలనాయుడు గత ఐదేళ్లగా ఎప్పుడైనా ప్రజాక్షేత్రంలో కనిపించారా? ప్రజల సమస్యలను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. తాను శ్రీరామ తీర్థ సాగర్ ప్రాజెక్టును పూర్తి చేసి సంవత్సరకాలంలోనే ప్రతి ఇంటికి తాగు, సాగునీరు అందేలా చూస్తానని, గాజుగ్లాస్ గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు:

యువతకి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు చంద్రబాబుతోనే సాధ్యం

సోంపురంలో ఎస్‌కోట ఉమ్మడి అభ్యర్థి కోళ్ల లలిత కుమారి

అశేష జనవాహినతో పోటెత్తిన ప్రచారం

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో యువతకి ఉపాధి ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని శృంగవరపుకోట నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కోళ్ల లలిత కుమారి అన్నారు. మండలంలోని సోంపురం అరిగిపాలెం ఆతవ గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు సారథ్యంలో సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ అని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ యువతని ఉపాధి అవకాశాలు లేకుండా చేసి నట్టేట ముంచారని సంపద సృష్టించకుండా రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి పదేళ్ల పాలన వెనక్కి నెట్టేసారన్నారు. అలాగే రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాజు, ఎస్ కోట జనసేన సమన్వయకర్త ఒబ్బిన సత్యనారాయణలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన చేతగాక కొందరు వ్యక్తుల చేతుల్లోనే పెట్టి వ్యవస్థలన్నీ నాశనం చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు.అలాగే విశాఖ పార్లమెంట్ పరిధిలో ఉన్న నియోజకవర్గాన్ని విజయనగరం జిల్లాలో ఉంచి నియోజకవర్గ అభివృద్ధిని నాశనం చేయాలని చూస్తున్న ఈ సైకోలకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, విశాఖ పార్లమెంటు అభ్యర్థి శ్రీ భరత్ లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని నియోజకవర్గం అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ పెద్దమ్మ శ్రీనాగి మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు,దుల్ల వెంకటరమణ, జొన్నపల్లి సత్తిబాబు, గొర్రెపోటు రాము, ప్రసాదు, రమణ, గుప్త, గోగాడ జగన్నాథం నాయుడు, నిరుజోగి అమ్మ తల్లి నాయుడు, గుమ్మడి గణేష్, వై సూర్యం,సలాది సూరిబాబు, గోకాడ నాగభూషణం, వేచలపు రామకృష్ణ,జోన్న పల్లి రమణ, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన చంద్రబాబు : కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన చంద్రబాబు ఎన్ని పొత్తులతో కలిసి వచ్చినా జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనలేరని డిప్యూటీ స్పీకర్ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రజాపాలన సాగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలో 47 వ డివిజన్ గంజిపేట అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్నికల ప్రచారం ప్రారం భించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన, సుపరిపాలన ప్రజల చెంతకు చేరింది అన్నారు. తాజాగా ప్రకటించిన మేనిఫెస్టో ద్వారా పేద వర్గాలకు మరింత మేలు చేకూరేలా ఉందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలతో 40 ఏళ్ల పాటు అనుబంధాన్ని పెంచుకున్నామన్నారు. అదే అభిమానంతో ప్రజల ముందుకు వెళ్లి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నామన్నారు. పరిపాలన చేయ దానికి చంద్రబాబు ఇక అనర్హుడని అన్నారు. శాశ్వతంగా జగన్ మోహన్ రెడ్డి ప్రజాభిమానాన్ని చూరగొని ముఖ్యమంత్రిగా వెలుగొందుతారని జోశ్యం పలికారు. పార్లమెంట్ సభ్యులుగా బెల్లాన చంద్రశేఖర్ ను, శాసనసభ్యులుగా తనను గెలిపించాలని కోరారు కార్యక్రమంలో మేయరు విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ పట్నాన పైడిరాజు, దూబే,పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధి పాలనకు మరోసారి ఆశీర్వదించాలి

వైసిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని వైసిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. సోమవారం 41వ డివిజన్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి నగరంలో జరిగిన అభివృద్ధి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలన గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఆమెకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి కోలగట్ల వీరభద్ర స్వామి నేతృతంలో జరిగిందన్నారు. అందరికీ వీరభద్ర స్వామి రోల్ మోడల్ అయితే, ప్రతిపక్ష నేతలు రోల్డ్ గోల్డ్ వంటి వారిని అన్నారు. ఆదర్శవంతమైన పాలన అందించిన వారికి ప్రజలు మరోసారి ఆదరించాలని కోరారు. ఎనీ టైం సర్వీసునందిస్తున్న కోలగట్ల లాంటి మనసున్న మనుషులకు పదవిని కట్టబెడితే ఎంత మంచి జరుగుతుందో ఐదేళ్లలో ప్రజలు చూశారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సుంకరి నారాయణస్వామి, కోఆప్షన్ సభ్యుడు రహీం తదితరులు పాల్గొన్నారు.

మే 13 పోలింగ్ రోజున సెలవు దినం : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలకు పోలింగ్ జరిగే మే 13న సోమవారం నాడు జిల్లాలో స్థానిక సెలవుదినంగా ప్రకటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడించారు. ఆరోజు ప్రైవేటు సంస్థల్లో పనిచేసే కార్మికులు తమ ఓటుహక్కు వినియోగించుకొనేందుకు వీలుగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881 ప్రకారం ఆరోజు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రంలో సెలవుదినంగా ప్రకటించేందుకు జిల్లా కలెక్టర్‌లకు అధికారాలు దఖలు పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు.

నగరపాలక సంస్థ పరిధిలో వారికి పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఎన్నికల నిబంధనావళి అమలులో ఉన్న కారణంగా మే, జూన్ నెలలకు గాను ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాల ప్రకారం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న పింఛన్‌దారులకు పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ ఎం ఎం నాయుడు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సిబ్బంది, సచివాలయ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచం పట్టిన వారు, చక్రాల కుర్చీలకు పరిమితమైన వారు, సైనిక్ వెల్ఫేర్ పెన్షన్లను ఇంటింటికి సచివాలయ సిబ్బంది ఒకటో తేదీన అందజేస్తారని చెప్పారు. ఆయా జాబితాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. మిగిలినవారికి నేరుగా డిబిటి విధానం ద్వారా వారి అకౌంట్లో మే ఒకటో తేదీన పెన్షన్ మొత్తాన్ని జమ చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికి పెన్షన్ ఇచ్చే వారి వివరాలు డిబిటీ ద్వారా పెన్షన్ జమ చేసే వారి వివరాలు సచివాలయాలలో ఉంచడం జరుగుతుందన్నారు. డిబిటి విధానంలో 17,604 మంది, డిబిటి కానివారు 5,840 మంది ఉన్నారన్నారు. పెన్షన్ తీసుకోవడానికి ఎవరూ సచివాలయాలు లేదా ఇతర కార్యాలయాలకు వెళ్ళనవసరం లేకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ విషయంలో సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు.

ఉచిత పుస్తక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : దయానంద్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : గురజాడ అప్పారావు స్వగృహంలో సహజ సాంస్కృతిక సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత పుస్తక కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కె. దయానంద్ కోరారు. సోమవారం గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన ఉచిత పుస్తక కార్యక్రమాన్ని సందర్శించి నచ్చిన పుస్తకాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రేమికుల కోసం ఎన్. కె. బాబు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారని ఆరోజు నుండి కొనసాగించడం అభినందనీయమని అన్నారు. సంఘం తరపున పుస్తకహుండీ, ఇంటింటి గ్రంథాలయాలు లాంటి అనేక వినూత్న కార్యక్రమాలను గత కొన్నేళ్లుగా చేపడుతున్నామని అన్నారు.

గెలిపించండి... గిరిజన గ్రామాలను అభివృద్ధి చేస్తా...

బొబ్బిలి కూటమి అభ్యర్థి బేబీ నాయన



విశాలాంధ్ర-మెరకముడిదాం: గిరిపుత్రులందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తానని బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి బేబీ నాయన అన్నారు. సోమవారము రావివలస పంచాయతీ పరిధిలో ఉదయం 7:30 గంటలకు ఆర్ చింతలవలస లో గిరిజనులు బేబీ నాయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మే 13 న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వము ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయలేకపోయాను అన్నారు. గిరిజనులకు కనీసం మౌలిక సదుపాయాలు కూడా ఈ శాసనసభ్యులు కల్పించలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి గిరిజనుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు. అ అనంతరం ఎను బరువు, మూల సెలగం మల్లు లోల్లార పాడు తదితర గ్రామాలలో పర్యటించి గిరిజనులకు సైకిల్ గుర్తుపై ఓటేయలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కే తిరుపతిరావు మండల పార్టీ అధ్యక్షులు కరణం విజయభాస్కర్, కోట సిర్లమ్ సర్పంచ్ ప్రతినిధి తాడ్డి శ్రీను, కొండ కెంగువ సర్పంచ్ ప్రతినిధి కోటి, మాజీ సర్పంచ్ సిరి పురపు శ్రీను, రామభద్రపురం సర్పంచ్ ఈశ్వరరావు, నరసాపురం సర్పంచ్ వెంకట్ నాయుడు, కొత్త రేగ సర్పంచ్ కిలపర్తి మురళి, ఎంపీటీసీలు వసంతల తిరుపతిరావు,చంద్ర, బ వి రేడ్డి శంకర్రావు, తారాపురం ఎంపిటిసి ప్రతినిధి బెవర చిన్నారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

చికాగో అమరుల త్యాగాల స్ఫూర్తితో కార్మిక పోరాటాలను బలోపేతం చేయండి

పికేఎస్ జిల్లా అధ్యక్షులు తమటాల

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రజా రైతు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మతోన్మాద బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు రక్తతర్పణం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను చట్ట సవరణ పేరుతో 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించి కార్మిక చట్టాలకు తూట్లు పొడిచిన బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు చరమగీతం పాడాలని ప్రగత శీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు తమటాల అప్పలనాయుడు, ప్రజా కళామండలి రాష్ట్ర బాధ్యులు తూముల సింహాచలంలు పిలుపునిచ్చారు. మండలం పిరిడి గ్రామంలో 138వ మేడే వేడుకలు జయప్రదం చేయాలని పిలుపునిస్తూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికులను దోపిడీ పీడనలకు గురిచేస్తున్న కార్పొరేట్ సంస్థలు సంఘటితం అవడం మాత్రమే కాకుండా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చాయన్నారు.గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చిందని మండిపడ్డారు. ఆర్ ఎస్ ఎస్ కనుసన్నల్లో ఈ దేశాన్ని కషాయం మయం చేస్తున్న మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను కార్పొరేట్ (అంబానీ ,ఆదానీ) శక్తులకు కట్టబెట్టేందుకు సిద్ధం అవుతున్నారని అడవులు నుండి ఆదివాసీలను, సముద్రం నుండి గంగ పుత్రులను వెడలగొట్టి మల్టీ నేషనల్ బహుళ జాతి కంపెనీలు దేశ సంపద్ ని అప్పగించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. చికాగో అమరుల త్యాగాల స్ఫూర్తితో కార్మిక పోరాటాలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్న ప్రగతిశీల కార్మిక సమాఖ్య మేడే 1వ తారీకు నుండి మే 5 కార్ల్ మార్క్స్ జయంతి వరకు ఊరూరా జరుపతలపెట్టిన మేడే కార్యక్రమాలను విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటింటా కూటమి అభ్యర్థి అదితి ప్రసారం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం పట్టణం 8వ డివిజన్లో గల బొంకుల దిబ్బ, గురాచారి వారి వీధి, లక్కపందిరి వారి వీధి, పత్తిపాటి వారి వీధి, లంక వీధి, దక్షిణగట్టు ప్రాంతాలలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన విజయనగరం శాసనసభ తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఈ ప్రచారంలో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించి, స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అదితి గజపతి రాజు మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ధరలు, పన్నులు, చార్జీలు, అప్పులు బాదుడు ద్వారా ఒక్కో కుటుంబంపై రూ.10 లక్షల భారం మోపిందని, బటన్ నొక్కుతున్నానని చెప్పి 10 రూపాయలు ఇచ్చి, 100 రూపాయలు దోచేసున్నాడని జగన్ ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైకాపా ప్రభుత్వ పాలనలో ఏ వర్గానికి చెందిన ప్రజలు ఆనందంగా లేరని, ఇది పరిపాలన చేతకాని అసమర్ధ ప్రభుత్వమని అన్నారు. పరిపాలన అంటే బటన్ నొక్కడమే కాదని, సంపద సృష్టించాలి, కంపెనీలు తీసుకురావాలి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, శాంతిభద్రతలు కాపాడాలి వీటితోపాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. ఇవన్నీ చేయగల నాయకుడు చంద్రబాబు నాయుడు అని, రాష్ట్రాన్ని సమర్ధ వంతంగా నడిపించగలరని, వైకాపా రాక్షస పాలన అంతం చేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి మంచి పరిపాలన ఇవ్వ డం మా లక్ష్యమని, అందుకోసం మూడు పార్టీలు కలిశామని అన్నా రు. అభివృద్ధి అనే మాట ఈ ఐదేళ్లలో కనిపించలేదని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత నిరుత్సాహానికి గురౌతున్నారని, దీనికితోడు విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయికి అలవాటు పడి వారి భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. మన పిల్లలు ఒకసారి ఇటువంటి డ్రగ్స్ కు బానిసలైతే పూర్తిగా వారి జీవితాలను కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. విజయనగరం అంటే విద్యలకు, ప్రశాంతతకు మారుపేరు, అటువంటి విజయనగరాన్ని గంజాయి నగరంగా మార్చేశారు ఈ వైకాపా నాయకులు అని విమర్శించారు. కావున విజయనగరం ప్రజలందరూ విజ్ఞతతో అలోచించి శాంతియుత, సమర్ధమైన పాలన అందించే తెలుగుదేశం పార్టీ కి మద్దతు ఇచ్చి మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి, కలిశెట్టి అప్పలనాయుడు గారిని ఎం.పి.గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లిమర్ల అసెంబ్లీ బరిలో 12 మంది అభ్యర్ధులు

ఒక్క అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ

బడుకొండ అప్పలనాయుడు వైసీపీ

లోకం నాగమాధవి (ఎన్డీఏ కూటమి)

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థులు సాధారణ ఎన్నికల బరిలో నిలిచారు. ఈ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 16 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. వీరిలో ముగ్గు రు అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. మిగిలిన 13 మందిలో కోలా వర్షిణి అనే అభ్యర్థి సోమవారం తన నామినేషన్ ఉపసంహ రించుకున్నారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల ఉపసం హరణకు గడువు ముగిసింది. దీంతో 12 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఈఆర్ఓ ఎం. నూకరాజు వెల్లడించారు. బరిలో నిలిచిన వారిలో బడుకొండ అప్పలనాయుడు (వైసీపీ), లోకం నాగ మాధవి (ఎన్డీయే కూటమి), సరగడ రమేష్ కుమార్ (కాంగ్రెస్), ఎరుకొండ తేజా రాణి(బీఎస్పీ), కర్రి కృష్ణ(ఎస్పీ), నడిపేన శ్రీను(అఖిల భారతీయ జన సంఘ్), టొంపల నరసయ్య(జై భీమ్ రావు భారత్), మజ్జి నాగమణి(జాతీయ జనసేన), లెంక మాధవి(నవరంగ్ కాంగ్రెస్) ఆదపాక సూరిబాబు(రెఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా), జేయేషు(స్వతంత్ర), పసుపులేటి సత్య ప్రసాద్ బాబు(స్వతంత్ర) ఉన్నారు. వచ్చే నెల 13న ఎన్నికలు నిర్వహించ నున్నారు. జూన్ 4న కౌంటింగ్ చేపడతారు.

పార్లమెంటు బరిలో 15. అసెంబ్లీకి 77 మంది పోటీ

విశాలాంధ్ర-విజయనగరం: నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. విజయనగరం పార్లమెంటుస్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలకు మొత్తం 77 మంది పోటీ పడుతున్నారు. విజయనగరం అసెంబ్లీ స్థానంలో 15 మంది అభ్యర్థులు, శృంగవరపుకోట లో 12, నెల్లిమర్ల లో 12, గజపతినగరం లో 13, చీపురుపల్లి లో 7, రాజాం లో 10, బొబ్బిలిలో 8 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మొత్తం ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి ఆరుగురు అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు.

తెర్లాంలో వైసీపీ అభ్యర్థి శంబంగి ప్రచారం

విశాలాంధ్ర-తెర్లాం : మండలం లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న బొబ్బిలి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి శంబంగి వెంకట చినప్పల నాయుడు. సోమవారం నియోజకవర్గం లో తెర్లాం మండలంలో తమ్మయివలస, కుమ్మరిపేట, జన్నివలస, కూనాయువలస, ఎమ్మార్ అగ్రహారం,రంగప్పవలస, వెళగవలస, పనుకువలస, సోముదువలస ఈ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ప్రజల వద్దకు వెళ్లి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ నవరత్నాల పథకాలు నేరుగా మీ ఇంటికే అందించడం జరిగింది అని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మీ అభ్యర్థి శంభంగి చినప్పలనాయుడు కు, ఎంపి అభ్యర్థి అయిన బెల్లాన చంద్రశేఖర్ కు ఓటు వెయ్యాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గెలిపించుకునే భాధ్యత మీ పై ఉందని ఎన్నికల ప్రచారం లో ప్రజలని శంభంగి చినప్పలనాయుడు కోరారు.ఈ ప్రచారం లో ఆయన తో పాటు మండల వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌కోట (అసెంబ్లీ) ఎన్నికల బరిలో 12మంది అభ్యర్థులు

రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ

కడుబండి శ్రీనివాసరావు (వైసీపీ)

కోళ్ల లలిత కుమారి (కూటమి అభ్యర్థి)

గేదెల తిరుపతి (కాంగ్రెస్)

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపు కోట అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో 12మంది అభ్యర్థులు ఉన్నారని రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ వెల్లడిం చారు. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో అభ్యర్థులకు గుర్తుల కేటా యింపు ప్రక్రియ సోమవారం మధ్యాహ్నం 3 గంటల అనంతరం నిర్వహించారు. ఇక పోటీలో ఉన్న అభ్యర్థులు, వారికి కేటాయించిన గుర్తుల వివరాలు ఇలా ఉన్నాయి. కడుబండి శ్రీనివాసరావు (వైఎస్సార్సీపీ-ఫ్యాన్), కోళ్ల లలితకుమారి (తెలుగుదేశం-సైకిల్), గేదెల తిరుపతి (కాంగ్రెస్-హస్తం), బోను కృష్ణ (బహుజన సమాజ్ పార్టీ-ఏనుగు), విన్నకోట జగన్నాథరావు (సమాజ్వాదీ పార్టీ-బైస్కిల్ పంప్), యాళ్ళ వెంకటరావు (జాతీయ జనసేన పార్టీ-పెన్ స్టైండ్), స్వతంత్ర అభ్యర్థులు గొల్ల ఈశ్వరరావు(బ్యాటరీ టార్చ్), చిప్పాడ శేషగిరిరావు(ప్రెజర్ కుక్కర్), పిడిది ఈస్వరమ్మ (యాపిల్), భాస్కరభట్ల పుష్పలత(రింగ్), లోకాభి రామకోటి కొట్యాడ(గాజు గ్లాసు), వారాది చిరంజీవి (బ్యాట్) వంటివి కేటాయించారు. కాగా వేసిన నామినేషన్లలో రమాదేవి కొట్యాడ, వబ్బిన సతీష్ తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారని రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ ప్రకటించారు. అలాగే ఈ జాబితా ఆమోదం పొందిన అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల వరుస క్రమం తెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో సహాయ రిటర్నింగ్ అధికారి, ఎస్.కోట తహశీల్దార్ కిరణ్ కుమార్, ఎన్నికల ఉప తహశీల్దార్ నారాయణమ్మ, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోటీలో 12మంది ఉన్నా.. ముగ్గురే ప్రధాన పార్టీల అభ్యర్థులు

శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో 12మంది అభ్యర్థులు ఉన్నా ప్రధానంగా వైఎస్సార్సీపీ నుండి కడుబండి శ్రీనివాసరావు, టీడీపీ నుంచి కోళ్ల లలితకుమారి, కాంగ్రెస్ నుంచి గేదెల తిరుపతి, ఇండిపెండెంట్ అభ్యర్థి లోకాభి రామకోటి కొట్యాడ మాత్రమే ప్రభావితం చూపుతారని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఇందిరమ్మ రాజ్యం వైఎస్ షర్మిలతో సాధ్యం

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా
- ఇంటింటికి ప్రచారంలో కాంగ్రెస్ ఎస్‌కోట అభ్యర్థి

గేదెల తిరుపతి



విశాలాంధ్ర-లక్కవరపుకోట: మహానేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలుగన్న ఇందిరమ్మ రాజ్యం ఆయన కుమార్తె, పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ద్వారానే శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గేదెల తిరుపతి అన్నారు. ఇండియా కోటమీలోని భాగస్వామ్య పార్టీలైన సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ జిల్లా నాయకులతో కలిసి సోమవారం మండల కేంద్రంలోని ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా గేదలు తిరుపతి మాట్లాడుతూ బిజెపి, వైసిపి, తెలుగుదేశం, మేనిఫెస్టోలు ప్రజలకు మేలు చేసే మేనిఫెస్టోలు కావని మోసపూరితమైన మేనిఫెస్టోలని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుడు పాలు చేసి డబ్బులు పంచడం మొదలుపెట్టారని రానున్న భవిష్యత్తు కాలంలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించే ఒక దమ్మున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని రాష్ట్ర ప్రజలకు అత్యంత సస్యశ్యామలంగా సుపరిపాలన అందించే ఏకైక రాజకీయ పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ ఒకటేనని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి ఇందిరమ్మని అన్నారు. తాటిపూడి రిజర్వాయర్ దిగునున్న పంట పంట పొలాలకు నీరు అందాలన్నా జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి సెరకు రైతన్నలకు అండగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని అన్నారు., రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా పేద విద్యార్థులు డాక్టర్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను చదువుకునే అవకాశం కల్పించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు ఆరోగ్యశ్రీ ద్వారా పేదలను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. పేదలు మధ్యతరగతి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న దేశానికి ఇండియా కోటను అధికారంలోకి రావడం అత్యవసరమని ప్రజలు గుర్తించి ఆస్తం గుర్తుపై ఓటు వేసి తనను అసెంబ్లీ అభ్యర్థిగా గెలిపించాలని గేదలు తిరుపతి విజ్ఞప్తి చేశారు తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు కేంద్రం ద్వారా 30 లక్షలు రాష్ట్రం ద్వారా 2.25 లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50% లాభంతో మద్దతు ధర, రైతు రుణమాఫీ 2 లక్షల వరకు, ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు గ్యారెంటీ, ఇల్లు లేని వారికి ఐదు లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, ఉపాధి హామీ పథకము ద్వారా కూలికి రోజుకు కనీసం 400 రూపాయలు వేతనం, వృద్ధులకు, నాలుగు వేల రూపాయలు, వికలాంగులకు 6000, సంక్షేమ పథకాల అమలు చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ఉపాధ్యక్షులు దేగల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కే సన్యాసి పాత్రుడు సీనియర్ నాయకులు నానాజీ, వీరభద్రరావు, సత్యారావు, అప్పారావు, గోపి, మహిళా కార్యకర్తలు బి గౌరీ, బి సన్యాసమ్మ, అక్కులమ్మ, బి నాగమణి, జి లక్ష్మి, బోని అప్పారావు, చుక్క జగన్నాథం, కలమూరు త్రిపుర గేదెల రవి, గేదెల మోహన్, వంశీ జానపద సూరి నాయుడు, సురేష్, లక్ష్మణరావు, కూటమి సిపిఐ సిపిఎం నాయకులు పెద్ద ఎత్తున మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి

ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి తెలిపారు. మండలం లోని ధర్మవరం మేజరు పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను తప్పక అమలు చేసి తీరుతామని తెలిపారు. చేనేతకు జీఎస్టీని మినహాయింపు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సి ఏ ఏ, ఎన్ ఆర్ సి, ఎన్ పి ఆర్, యుసిసి చట్టాలను రద్దు చేస్తామని తెలిపారు. రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు, రైతు పెట్టుబడి మీద 50 శాతము లాభంతో మద్దతు ధర, ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీసం 400 రూపాయలు వేతనము, వృద్ధులకు, వితంతువులకు రూ.4,000 పెన్షన్, వికలాంగులకు రూ. 6000 పెన్షన్ ఇవ్వబడుతుందన్నారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు గ్యారంటీతో తదితర పథకాలను వెనువెంటనే అమలు చేస్తామని వెల్లడించారు. ఇక చేనేత వ్యాపారులు, కార్మికుల సంక్షేమానికి చేనేత బ్యాంకు ఏర్పాటు చేస్తామని, పట్టు ముడి సరుకు కొనుగోలుకు 40 శాతం రాయితీ ఇస్తామని, చేనేత ప్రాంతాలలో ప్రభుత్వ సహకారంతో ముడి సరుకు విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ఆంధ్ర సిల్క్ బోర్డును కూడా ఏర్పాటు చేస్తామని, ఆత్మహత్యలు చేసుకున్న నేతలను తగిన ఆర్థిక సహాయంతో ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పదాల మణిబాబు, హనుమాలశెట్టి సన్యాసిరావు (నానాజీ), సీపీఐ మండల కార్యదర్శి భీముడు, సీపీఎం నాయకులు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీఏ అభ్యర్థిని గెలిపించండి

టిడిపి మండల అధ్యక్షులు తాడ్డే సన్యాసినాయుడు

విశాలాంధ్ర-మెరకముడిదాం : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు చీపురుపల్లి నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని మెరకముడిదాం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డే సన్యాసినాయుడు టిడిపి జనసేన బిజెపి మండల నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాటడ్డే సన్యాసినాయుడు మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో చంద్రబాబును నాయకత్వం రాష్ట్రంలో రాబోతుందని, సూపర్ సిక్స్ పథకాల అమలు చేయడం జరుగుతుందని ఇంటింటి ప్రచారంలో ప్రజలను అభ్యర్థించి ఎన్డీఏ కూటమికి తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కాలం చెల్లినట్టే....

టీడీపీ చీపురుపల్లి అసెంబ్లీ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కాలం చెల్లిందని తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని దేవరపదలం నీమ్మలవలస కరకం పెదా నడిపల్లి అలజంగి గొల్లల ములగాం గొల్లల పాలెం చిన్న నడిపల్లి తదితర గ్రామాల్లో ఆయన ఎన్నికల పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. అరేయ్ అరాచక ప్రభుత్వాన్ని పారద్రోల ఎందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. దుష్ట ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు తహతహలాడుతున్నారన్నారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ముద్దులు ఇచ్చి ఎన్నికల తరువాత గుద్దులు గుద్దుతున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి చెడకాన రాలేదన్నారు. ఈ ప్రాంతంలో తెలుగు దేశం ప్రభుత్వంలో శంకుస్థాపన చేపట్టిన తోటపల్లి ప్రాజెక్టును 2014 తర్వాత మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేసిందని ప్రస్తుతం తోటపల్లి ప్రాజెక్టు కాలువలు నెలకొన్న పూ పూడికతీతలను తీసేందుకు కేవలం 100 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం మంజూరు చేయలేక పోయిందన్నారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారం వచ్చాక తోటపల్లి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి కూడికలు తొలగించి ఈ ప్రాంత రైతులకు సాగు త్రాగునీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వైయస్ ప్రభుత్వంలో మంత్రులు నాయకులు ఇసుక మాఫియా మద్యం మాఫియా మాంగనీస్ మాఫియాలకు పాల్పడి తమ జేబులు నింపుకుంటున్నారే తప్ప ప్రజా సంక్షేమం వారికి పట్టలేదని ఆయన అన్నారు. దౌర్జన్యం దోపిడీలు పచ్చిమిరపయాయని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయిందని ఎన్నికలు వచ్చిన తరువాత ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ కె త్రిమూర్తులు రాజు. మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు. తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రౌతు కాము నాయుడు మన్నే ప్రకాష్ రావు దేవరపు దినం రమేష్. సేనాపతి శ్రీనివాసరావు మహంతి అప్పలనాయుడు వర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

సిటియు లో వికసిత్ భారత్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం లో వికసిత్ భారత్ 2047-యువమంతన్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణం కోసం జీవనశైలి అనే అంశాన్ని ఆధారంగా చేసుకొని 'నమూనా ఐక్యరాజ్యసమితి' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ కులపతి ప్రొఫెసర్ రాఘవేంద్ర పి. తివారి మాట్లాడుతూ అభివృద్ధికి విఘాతం కలిగించే వివిధ కారణాలను అవగాహన చేసు కోవడానికే ఈ మోడల్ యునైటెడ్ నేషన్ కార్యక్రమం అని విద్యార్థులకు వివరించారు.అనంతరం సిటియు వైస్-ఛాన్సలర్ ప్రొ.వి.కటిమని మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే ప్రతీ అంశాన్ని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా అందించడం జరుగుతుందని విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ వికాసామ్ కొరకు ఏర్పాటుచేసే ఇటువంటి కార్యక్రమాలలో విదార్థులు చురుకుగా పాల్గొని పరిణితి చెందిన పౌరులు గా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన "నమూనా యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం మరియు నమూనా అల్ ఇండియా పొలిటికల్ పార్టీస్ మీటింగ్" లలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమకు కేటాయించిన దేశాలు పార్టీల తరపున వివిధ అంశాలను రసవత్తరంగా ప్రదర్శించారు. ఈ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో టూరిజం ట్రావెల్ మ్యానేజ్మెంట్ డిపార్ట్మెంట్ కి చెందిన డాక్టర్ కుసుమ్ కోఆర్డినేటర్ గా వ్యవహరించగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసన్, డీన్ ప్రొఫెసర్ శరత్చంద్రబాబు, డాక్టర్ ప్రేమ చట్టర్జీ, డాక్టర్ ఎన్. వి. ఎస్. సూర్యనారాయణ, డా.ప్రసాద్ మన్నాల, ఇతర అధ్యాపకులు, నాన్ టీచింగ్ వివిధ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపి కి మద్దతు పలకండి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకి మేలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని ఎన్నికల హామీలు శత శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రెండోసారి అధికారంలోకి రావడానికి అండగా ఉండాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘం పరిధిలో గల 30వ వార్డు తారకరామా కాలనీ లో సార్వత్రిక ఎన్నికల ప్రచారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి కి వార్డు ప్రజలు దిష్టి తీసి ఘనంగా ఆశీర్వదించారు. స్కావెంజర్స్ వీధిలో మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి కి మద్దతుగా పూలమాలవేసి ఆశీర్వదించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, వార్డు కౌన్సిల్ సభ్యులు వాడపల్లి వనిజ మనోజ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్, కౌన్సిల్ సభ్యులు పాలవలస ఉమామహేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గొలగాని రమాదేవి, న్యాయవాది రూంకానా ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

మే లో పెన్షన్లు బ్యాంకు ఖాతాలలో జమ : ఎంపిడిఓ చంద్రకళ

విశాలాంధ్ర-భోగాపురం: మే నెలలో పంపిణీ చేయనున్న సామాజిక భద్రతా పింఛనులకు సంబంధించి ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను జారీచేసిందని ఎంపిడిఓ జి. చంద్రకళ తెలిపారు. మే నెలలో పింఛను దారుల బ్యాంకు ఖాతాలలో పెన్షన్ జమ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. తీవ్ర అనారోగ్యం కలిగిన వారికి, మంచాన పడి ఉన్నవారికి, చక్రాల కుర్చీలకు పరిమితమైన వారికి,వృద్ధ వితంతువులకు ఇంటికి వచ్చి పింఛను పంపిణీ చేయబడుతుందని తెలిపారు. ఎవరెవరికి బ్యాంకు ఖాతాలలో జమచేయబడుతుంది. ఎవరికీ ఇంటికి వచ్చి పింఛను పంపిణీ చేయబడుతుంది ఏ ఒక్క పెన్షనర్ కూడా సచివాలయానికి పెన్షన్ కొరకు రావలసిన అవసరం లేదన్నారు. ఈ విషయమై ఎటువంటి సందే హాలు ఉన్నా సంబంధిత సచివాలయ పంచాయితీ కార్యదర్శులను సంప్రదించాల్సిందిగా కోరారు.

మీకు మంచి చేసిన వైసీపీని మళ్లీ గెలిపించండి

ఎమ్మెల్యే అభ్యర్థి కదుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మీకు మంచి చేసిన వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించండని కృష్ణాపురం ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి కృష్ణాపురం, వేములాపల్లి, సంతగవిరమ్మపేట గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చారు. మాకు అధికారం ఇస్తే అది చేస్తాం ఇది చేస్తాం అని తెలుగుదేశం పార్టీలా మాయమాటలు చెప్పకుండా మా ప్రభుత్వంలో మీకు అభివృద్ధి సంక్షేమం జరిగితేనే మా ప్రభుత్వానికి ఓటు వేయండి అంటూ చెప్పగలిగిన ఏకైక గట్స్ ఉన్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలుస్తారని ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఇప్పటికే గడపగడపకు తిరిగి మీ సమస్యలు చాలావరకు పరిష్కరించామని వెల్లడించారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి రమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, సర్పంచ్ యామినీదేవి, నాయకులు వారాది ఈశ్వరరావు, సాంబరాజు, సీతారాంపురం సర్పంచ్ చిన్నం నాయుడు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాతాంవలస లో టిడిపిని వీడి వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: సాతాంవలస గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సమక్షంలో వైసిపి కండువా కప్పి మర్యాదపూర్వకంగా పార్టీ లోనికి ఆహ్వానించడం జరిగింది. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో రాబోతుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో మే 1 నుంచి వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం

చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోటలోని కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో మే ఒకటవ తేదీ నుండి 31వ తేదీ వరకు వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్టు చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు సోమవారం తెలియజేశారు. గత 18 సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీరాములు తెలిపారు .ఈ శిక్షణ శిబిరంలో 7 సంవత్సరముల నుండి 15 సంవత్సరంల వయసు వరకు గల బాల, బాలికలకు ఇక్కడ బ్యాడ్మింటన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇక్కడ శిక్షణ పొందిన ఎంతోమంది కొణదం ప్రీతి, ఎస్.దినేష్ కుమార్, జివిల్వి సాయికిరణ్, ఆర్. మోహన్ రాజు, ఆర్.శివకుమార్, కే. గోవిందరావు, కే తిరుపతిరావు, కే. అరుణ, పి.రంసి, ఆర్.రాజేంద్ర కుమారి, డి.రమాదేవి, జె.శ్రీయాదేవి, బి.హారిక, పి. మౌనిక, ఎం.జాన్సన్, పి.సుమన్, ఎండి నిషాద్ ఫాతిమా, పి.రమ్య వంటి కొన్ని వందల మంది క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో రాణించారని గుర్తు చేశారు. ఈ శిక్షణా శిబిరానికి మహమ్మద్ ఖలీలుల్లా(అస్లాం), బి.హరిక, పి.మౌనిక తదితరులు శిక్షకులుగా వ్యవహరిస్తారని శ్రీరాములు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఎవరైనా పాల్గొనవచ్చునని, ఉదయం 6.00 నుండి 7.30 వరకు, సాయంత్రం 5.00గంటలను%శీ%డి 6.00గంటల వరకు కోచింగ్ ఉంటుందని చీఫ్ కోచ్ శ్రీరాములు వెల్లడించారు.

ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : నగరంలోని పూల్బాగ్ ప్రాంతంలో వున్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకు 2024-25 సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె.దయానంద తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశంకోరే బాలబాలికలు వినికిడి లోపం ఉన్నట్టు సదరం సర్టిఫికేటు, జనన, కుల ధ్రువపత్రం, పాఠశాల బదిలీ సర్టిఫికేట్లతో పాటు రైస్ కార్డు లేదా రేషన్కార్డు, ఆధార్, బ్యాంకు అకౌంట్ పాస్పుస్తకం మొదటి పేజీ జిరాక్సు ప్రతితో పాఠశాలలో సంప్రదించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మూగ చెవిటి బాల, బాలికలు యీ పాఠశాలలో చేరేందుకు అర్హులని పేర్కొన్నారు. యీ పాఠశాలలో 1వ తరగతిలో చేరేందుకు 6 నుండి 8 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలన్నారు. టి.సి.ఆధారంగా అన్ని తరగతుల్లో ప్రవేశం వుంటుందన్నారు. యీ పాఠశాలలో చేరే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, హాస్టల్ సౌకర్యంలో భాగంగా భోజన వసతి సౌకర్యాలు, కాస్మెటిక్స్, వినికిడి యంత్రం, 4 జతల బట్టలు(యూనిఫాం), దుప్పట్లు, ట్రంకుపెట్టె, ప్లేటు-గ్లాసు, బూట్లు, సాక్సులు, టై, బెల్టు, మొదలైనవి ప్రభుత్వం ద్వారానే అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో ప్రవేశానికి ఎలాంటి ప్రవేశ రుసుంలేదని, డొనేషన్లు లేవని పేర్కొన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, కంప్యూటర్ విద్య, డిజిటల్ క్లాస్ రూం మొదలైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చదువు నేర్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. యీ పాఠశాలలో చేరేందుకు ఆసక్తికలవారు 9000013640, 9440437629 మొబైల్ నెంబర్లలో సంప్రదించి యీ పాఠశాలలో ప్రవేశంకోసం మరింత సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

నాయీ బ్రాహ్మణులను గుర్తించి అక్కున చేర్చుకున్నది జగనన్నే..

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : దేశ చరిత్రలో నాయీ బ్రాహ్మణులను గుర్తించి అక్కున చేర్చుకున్న ఒకే ఒక్క నాయకుడు ముఖ్యమంత్రి జగనన్నే అని ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కడుబండి నాయీ బ్రాహ్మణులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కడుబండి మాట్లాడుతూ మీకోసం జగనన్న వివిధ రకాల చట్టాలు చేసారన్నారు. జగనన్న మాట ఇచ్చాడు అంటే తప్పకుండ నేరవేరుస్తాడని స్పష్టం చేశారు. కాబట్టి జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘ పెద్దలు మాట్లాడుతూ మాకు అనేక రకాలుగా ఆదరించి మమ్మల్ని గుర్తించి మాకు అనేకరకాల పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని సిఎంగా..కడుబండి శ్రీనివాసరావుని ఎమ్మెల్యేగా గెలిపించుకోడానికి బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపించుకోడానికి మావంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, జిల్లా అధ్యక్షులు అతవ రమేష్, నియోజకవర్గ కన్వీనర్ కోడూరు శ్రీనివాస్, సన్యాసిరావు, ఈశ్వరరావు, బొందపల్లి శివ, ఐదు మండలాల ప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణం ఉంటే రాష్ట్రాలు దేశాలు బాగుపడతాయి....

కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణం ఉంటేనే రాష్ట్రాలు దేశాలు బాగుపడతాయని తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు అన్నారు స్థానిక నటరాజ్ రెసిడెంట్స్ నందు జరిగిన ఆర్యవైశ్యులు కళింగ వైశ్యులు ఆత్మీయ సమావేశమునందు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత వాతావరణ ఉంటే ప్రపంచంలో ఉన్నటువంటి పెట్టుబడులు ఇప్పటి ముప్పడిగా తరలి వస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సక్రమ పద్ధతిలో నడిస్తే పన్నులు వాటి అతడు అవే తిరిగి వస్తాయని ఆయన అన్నారు. ప్రదేశ్ రాష్ట్రంలో 1987 89 లో వాణిజ్య పనులుగా శాఖ మంత్రిగా చేసినప్పుడు. వాణిజ్య పనులు శాఖ ద్వారా 3700 కోట్లు ఆదాయం వచ్చేదని. అందులో సేల్స్ టాక్స్ ద్వారా 1220 కోట్లు ఆదాయం వచ్చేదని. ఆనాడు అందులో నుంచి జీతభత్యాలు ఇతర అన్ని ఖర్చులు చేసేవారని. ప్రస్తుతం 5 లక్షల కోట్లు ఆదాయం వస్తున్నప్పటికీ అభివృద్ధి జరగడం లేదని ఆయన అన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని వ్యాపారస్తులు ఎవ్వరు జడాల్సిన పనిలేదని స్వేచ్ఛగా తమ తమ వ్యాపారాలు చేసుకోవచ్చని ఆయన అన్నారు. వ్యాపారస్తులు ఎవ్వరికీ కూడా మామూలు ఇవ్వాల్సిన పని లేదన్నారు తమ వ్యాపారాలను స్వేచ్ఛగా జరుపుకొని బాగు

ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర కార్యదర్శి సుధారాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి కోళ్ల లలితకుమారి తరపున ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల మెయిన్ రోడ్డు పరిధిలో రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి, ఎస్.కోట టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బాబు సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి లలితకుమారి తప్పక విజయం సాధిస్తారని, ప్రజల్లో ఆమెపై సానుభూతి ఉందని వెల్లడించారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వైసీపీకి చెందిన వందలాది మంది కార్యకర్తలు, ప్రజలు టీడీపీలో చేరుతున్నారని..ఇదే లలితకుమారి గెలుపునకు ఒక ఉదాహరణ అని సుధారాణి వివరించారు.

యువతకు పుస్తకాలు అందజేసిన ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఇటీవల జరిగిన గ్రూప్ 2 పరీక్ష కు మెయిన్ కు సెలెక్ట్ అయినా యువతకు ఆశయ సంస్థ అధ్యక్షులు రెడ్డి రమణ కు వద్దకు వచ్చి గ్రూప్ 2 పుస్తకాలు కావాలని అడిగేరు సహకరంతో విజయనగరం నుండి కొన్ని తెచ్చి ఈరోజు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ యువత ఉద్దేశించి మాట్లాడాతు కష్టపడి చదివి అనుకున్నాది సాధించాలని అందులో ఎన్ని ఒంటములు అయినా ఎదుర్కొని విజయం షాధించాలని నేటి యువతరం మీరు అనుకున్న రంగంలో ఎంచుకొని అందులో దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

ఎన్నికల సందేహాల నివృత్తికి అభ్యర్థులూ సంప్రదించండి

రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ



విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎన్నికల సందేహాల నివృత్తి కోసం సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సీతారాం జాట్ (6300320829)ను సంప్రదించాలని ఎస్.కోట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సీతారాం జాట్ శృంగవరపుకోట నియోజకవర్గంతో పాటు విశాఖ వెస్ట్, గాజువాక నియోజకవర్గాలకు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గా ఉన్నారని మురళీకృష్ణ తెలిపారు.

ఓపిఓ లు మే 1లోగా పోస్టల్ బ్యాలెట్కు దరఖాస్తు చేయవచ్చు

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలో జరగనున్న సాధారణ ఎన్నికల విధుల్లో భాగంగా కొత్తగా ఇతర పోలింగ్ సిబ్బంది(ఓ.పి.ఓ)లుగా నియమితులైన వారు మే 1వ తేదీలోగా తమ ప్రాంత తహశీల్దారుకు పోస్టల్ బ్యాలెట్కు తమ దరఖాస్తులను అందజేయవలసి వుంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోని ఓపిఓలు ఫారం-12 లో దరఖాస్తులు అందజేయాల్సి వుంటుందన్నారు.

ఆక్రమణలో దాసరి బంధ చెరువు జలాధర్ కాలువ

ఆక్రమణలు నివారించాలని రైతులు ఫిర్యాదు

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో తెర్లాం గ్రామంలో ఉన్న దాసరి బందా జల ఆధార కాలువ అక్రమ కట్టడాలతో కాలువ కుచించిపోయిందని అక్రమ కట్టడాలు నిరోధించాలని గ్రామానికి చెందిన ఆయ కట్టు రైతులు బోన్ అప్పలనాయుడు, మెండు రాము, బోన్ సురేష్, రాము రైతులు తాసిల్దార్ కు, బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారికి ఫిర్యాదు చేశారు. అయితే ఈ కాలువపై గత కొంతకాలంగా ఎవరికి వారు నచ్చినట్లు కానాల కడుతున్నారు. ఈ మధ్యకాలంలో గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ తండ్రి శ్రీనివాసరావు, అంట్లవర గ్రామానికి చెందిన కోట అప్పలనాయుడు ఇద్దరూ గతవారం రోజులుగా కాలువబట్టిని సగంనకు పైన ఆక్రమించుకొని పెద్ద పెద్ద రాతి కట్టడాలు నిర్మిస్తు న్నారు. దానివలన చెరువుకు మీరు సరిగా రాదు, దీని మూలంగా పంటలకు నష్టం కలుగుతుందని, కావున అక్రమ కట్టడాలు తొలగించాలని రైతులను కాపాడాలని గ్రామానికి చెందిన రైతులు పిర్యాదు చేశారు.

సీఎం జగన్ ను మరోసారి ఆదరించండి

డిసిసిబి చైర్మన్ వివి చినరామ నాయుడు

విశాలాంధ్ర-వేపాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమ పేరిట అభివృద్ధి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆదరించాలని డిసిసిబి చైర్మన్ వే చలపు వెంకట చిన రాము నాయుడు అన్నారు. మండలంలోని వీలుపర్తి, వేపాడ శివారు గ్రామాలైన రాయుడుపేట, రాయుడుపేట కాలనీ, బక్క నాయుడు పేట గ్రామాలలో పార్టీ శ్రేణులతో ఆయన ఆదివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల మ్యానిఫెస్టో అందించి రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందేలా జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాన్నారని కావున వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కడుబండి శ్రీనివాసరావుని ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, గోకేడ సత్యంనాయుడు,ఖండిపల్లి పెదనాయుడు,నవుడు శ్రీనివాసరావు,ఆదపు రెడ్డి ముత్యాల నాయుడు,గొంప చంద్రరావు,ముదారపు ఈశ్వర రావు,వంటాకు భాస్కరరావు, బూసరి సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ దారులు సచివాలయాలకు వెళ్ళద్దు

ఎంపీడీవో జయంతి ప్రసాద్

విశాలాంధ్ర-గజపతినగరం: పింఛన్ దారులు గ్రామ సచివాలయాలకు రాకూడదు అని గజపతి నగరం ఎంపీడీవో జయంతి ప్రసాద్ తెలిపారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మే జూన్ నెలలో పింఛన్ డిబిటి లేదా డోర్ డెలివరీ చేస్తారని అన్నారు ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఇంటి నుంచి బయటకు రావద్దన్నారు.

ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలోని పూల్బాగ్ ప్రాంతంలో వున్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకు 2024-25 సంవత్సరంలో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె.దయానంద తెలిపారు. ఈ పాఠశాలలో ప్రవేశంకోరే బాలబాలికలు వినికిడి లోపం ఉన్నట్టు సదరం సర్టిఫికేటు, జనన, కుల ధ్రువపత్రం, పాఠశాల బదిలీ సర్టిఫికేట్లతో పాటు రైస్ కార్డు లేదా రేషన్కార్డు, ఆధార్, బ్యాంకు అకౌంట్ పాస్పుస్తకం మొదటి పేజీ జిరాక్సు ప్రతితో పాఠశాలలో సంప్రదించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మూగ చెవిటి బాల, బాలికలు యీ పాఠశాలలో చేరేందుకు అర్హులని పేర్కొన్నారు. యీ పాఠశాలలో 1వ తరగతిలో చేరేందుకు 6 నుండి 8 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలన్నారు. టి.సి.ఆధారంగా అన్ని తరగతుల్లో ప్రవేశం వుంటుందన్నారు. యీ పాఠశాలలో చేరే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, హాస్టల్ సౌకర్యంలో భాగంగా భోజన వసతి సౌకర్యాలు, కాస్మెటిక్స్, వినికిడి యంత్రం, 4 జతల బట్టలు(యూనిఫాం), దుప్పట్లు, ట్రంకుపెట్టె, ప్లేటు-గ్లాసు, బూట్లు, సాక్సులు, టై, బెల్టు, మొదలైనవి ప్రభుత్వం ద్వారానే అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో ప్రవేశానికి ఎలాంటి ప్రవేశ రుసుంలేదని, డొనేషన్లు లేవని పేర్కొన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, కంప్యూటర్ విద్య, డిజిటల్ క్లాస్ రూం మొదలైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చదువు నేర్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. యీ పాఠశాలలో చేరేందుకు ఆసక్తికలవారు 9000013640, 9440437629 మొబైల్ నెంబర్లలో సంప్రదించి యీ పాఠశాలలో ప్రవేశంకోసం మరింత సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి నియోజకవర్గం, చీపురుపల్లి మండలం చీపురుపల్లి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళావెంకట రావు సమక్షంలో చీపురుపల్లి మండలం, చిననడిపల్లి మాజీ ఎంపీటీసీ గడే అప్పల నాయుడు వారి కుమారుడు శ్రీనివాస్, యాదవులు, ఇదదాస మరియు గండమాన కుటుంబీకులుతో సహా పలు కుటుంబాలు సీనియర్ నాయకులు వెలిచేటి సదా శివ కరుణాకర్, రవికుమార్, రజేష్ బాబు, బోడసింగి అప్పలరాజు, సిరిపురపు పాపినాయుడు, పెద బంటుపల్లి మాజీ సర్పంచ్ మన్నే ప్రకాష్ రావు ఆధ్వర్యంలో వైసిపిను వీడి టీడీపీలో చేరారు. వైసీపీ నుంచి టిడిపి పార్టీలో చేరిన వారికి కిమిడి కళా వెంకట్రావు పార్టీ కండువాళ్ళ వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి నిరంతరము ప్రాధాన్యతన ఇస్తూనే ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తులు రాజు రౌతు కాము నాయుడు దన్నాన రామచంద్రుడు సేనాపతి శ్రీనివా సరావు కారణం మురళి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలి

కొండపల్లి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిం చాలని గజపతినగరం నియో జకవర్గం కూటమి అభ్యర్థి కొండ పల్లి శ్రీనివాసరావు తండ్రి గంట్యాడ మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు అన్నారు.ఇంగిలాపల్లి గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మండల నాయుకులు కార్యకర్తలు ,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు . రాష్ట్రంలో అరాచక పాలన విడనాడి అభివృద్ధి పాలన కోసం బాటలు వేసే నాయకుడు, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు సైనికుడులా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి,మాజీ వైస్ ఎంపిపి పెద్దింటి మోహనరావు, మాజీ జెడ్పిటిసి మిత్తి రెడ్డి లక్ష్మి, నాయకులు బెజవాడ బంగారు నాయుడు, బోడ సింగి సత్తిబాబు, మిత్తిరెడ్డి ఈశ్వరరావు, మజ్జి మహేష్, వంగపండు క్రిష్ణమూర్తి నాయుడు, స్థానిక నాయకులు,గాడి క్రిష్ణటిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభ్యర్థి రామకోటికి 'గాజు గ్లాసు' గుర్తు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జనసేన ఎస్.కోట మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, రెబల్ అభ్యర్థి లోకాభి రామకోటి కొట్యాడ నామినేషన్ దాఖలు చేసిన విషయం విదితమే. కాగా ఈ ఎన్నికల్లో రామకోటికి "గాజు గ్లాసు" గుర్తును కేటాయించారు. ఈ సందర్భంగా రామకోటి తన కార్యాలయంలో సోమవారం సాయంత్రం మాట్లాడుతూ జనసేన పార్టీ నుంచి రాజీనామా చేసి వెళ్లినప్పటికీ నాకు గాజు గ్లాసు గుర్తు రావడం బాగుందని, ఇది నా గెలుపునకు మరింత దోహదపడుతుందన్నారు. గుర్తు కేటాయింపు జరిగినందున ఇక నియోజకవర్గ పరిధి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపడతామని రామకోటి తెలిపారు.

సంక్షేమ పథకాలు అందజేస్తున్న వైసీపీని ఆశీర్వదించండి

ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి భార్య డాక్టర్ మధు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సంక్షేమపథకాలు అందజేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి భార్య డాక్టర్ మధు పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలం, వీరనారాయణం గ్రామంలో వైఎస్సార్సీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన భర్త కడుబండి శ్రీనివాసరావుకి, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మికి మద్దతుగా డాక్టర్ మధు సోమవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుకి వీరనారాయణం ప్రజలు ఘన స్వాగతం పలికి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవీఎం మిషన్లో రెండు ఓట్లు ఫ్యాన్ బటన్ పై వేసి ఇద్దరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఐదేళ్లలో అవినీతి రహితంగా పరిపాలన అందించారని, ప్రజలందరూ గుర్తించి ఆదరించాలని కోరారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో జీసీసీ రాష్ట్ర చైర్మన్ శోభ స్వాతిరాణి, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, సర్పంచ్ సరోజిని, నాయకులు ముమ్ములూరి స్వామినాయుడు, పోతనాపల్లి, తలారి గ్రామాల సర్పంచులు కూనిరెడ్డి వెంకటరావు, రంది అరుంధతి, జేసీఎస్ మండల కన్వీనర్ వాకాడ సతీష్, మండలంలో ఉన్న పలు గ్రామాల ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.